

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం, 24 ఆగస్టు 2025 | 8 పేజీలు












## సీఎం చంద్రబాబుకు హెలిపాడ్ వద్ద స్వాగతం పలికిన ఇన్చార్జి మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు,అధికారులు








**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురంలో "స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని పెద్దాపురం – సామర్లకోట రహదారి మార్గంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం హెలిప్యాడ్ నుంచి బయలుదేరి పెద్దపురంలో స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనడానికి బయలుదేరి వెళ్ళారు. అంతకు ముందు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికినవారిలో కాకినాడ జిల్లా ఇంచార్జ్ మంత్రి,పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ, కార్మిక శాఖ మంత్రి వి.సుభాశ్,స్థానిక శాసన సభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కాకినాడ లోక్‌సభ సభ్యులు తంగెల్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ జిల్లా స్పెషల్ ఆఫీసర్ జి. వీరపాండ్యాన్, జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.బిందు మాధవ్, ప్రభుత్వ విప్‌లు తునిఎమ్మెల్యేలు యనమల దివ్య, ముమ్మిడివరం ఎమ్మెల్యే డి.సుబ్బరాజు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, కర్రీ పద్మశ్రీ, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు),ప్రత్తిపాడు ఎమ్మెల్యే వి.సత్యాప్రభ,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, అనపర్తి ఎమ్మెల్యే ఎన్. రామకృష్ణ రెడ్డి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ,రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ టి. సుధీర్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు తదితరులు ఉన్నారు.

### మున్సిపల్ కార్మికులకు

# రూ.కోటి బీమా




- అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత మున్సిపాలిటీలు
- వైసీపీ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్
- దివ్యాంగ పింఛన్లపై అపోహలొద్దు... అర్హులందరికీ ఇస్తాం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వారి ఆరోగ్యాలను పణంగా పెడుతున్న మున్సిపల్ కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కొత్త వేతన అకౌంట్ల ద్వారా రాష్ట్రంలో పనిచేస్తున్న 55,686మంది కార్మికులకు అదనపు ప్రయోజనం చేకూరుస్తున్నామని చెప్పారు. ప్రమాదవశాత్తూ మరణించిన రెగ్యులర్ కార్మికులకు రూ.1 కోటి, ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు రూ.20 లక్షల చొప్పున వారి కుటుంబాలకు బీమా సొమ్ము అందజేస్తామని అన్నారు. శాశ్వత వైకల్యం పొందినా ఇంతే మొత్తాన్ని అందిస్తామని ప్రకటించారు. అదేవిధంగా వారి పిల్లలకు రూ.8 లక్షల వరకు విద్యా సాయం చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.




- తరువాయి 2లో..

## స్వచ్ఛ-ఆంధ్ర ర్యాలీలో పాల్గొన్న సీఎం చంద్రబాబు






**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా స్వచ్ఛతా ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సీఎంతో పాటు ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, మెడికల్ విద్యార్థులు,స్థానికులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం అక్కడి మ్యాజిక్ డ్రెయిన్లను సీఎం పరిశీలించారు.వాటి నిర్మాణం,ఉపయోగం గురించి పారిశుధ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

- తరువాయి 2లో..

### బంగారు కుటుంబాలతో ముచ్చటించి..

## మార్గదర్శులను సత్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి





**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** జీరో పావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ప్రజా వేదిక వద్ద నందిక మార్తా, యండమూరి ఏసమ్మ, రాజారపు వీరలక్ష్మి, కడగాల గౌరీ, కోసి ఉదయ్ కుమారి, పలివెల వీరలక్ష్మి, మల్లాడిరాజేశ్వరి,మాటంసత్యవేణి, నరుకుల శ్రీదేవి, ఇజ్జీన స్వాతి బాంగారు కుటుంబాలతో సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ముచ్చటించారు. వీరిని దత్తత తీసుకున్న మార్గదర్శకులు లలిత ఇండస్ట్రీస్ మట్టే శ్రీనివాసు, పట్టాభి ఆగ్రో ఫుడ్స్ బీవీ కృష్ణారావు, కొడవాటి గాంధీ, రెడ్ క్రాస్ సిహెచ్ విజయ ప్రకాష్,శ్రీఆది లక్ష్మి ఇండస్ట్రీస్ ఎన్. రామకృష్ణ, అపర్ణ ఎంటర్ప్రైజెస్ పి.అజయ్ కుమార్, శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ వి.సూర్య ప్రకాశరావు,

- తరువాయి 2లో..


# స్వచ్ఛ-ఆంధ్ర ర్యాలీలో పాల్గొన్న సీఎం చంద్రబాబు






**మొదటిపేజి తరువాయి**

వీటి ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు పారిశుధ్య నిర్వహణ భారం కూడా తగ్గుతుందని కార్మికుల వివరించారు. దీనిలో భాగంగా సీఎం చంద్రబాబు పారిశుధ్య కార్మికులు వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.



# మూడవ రోజుకు చేరిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు

**విజేతలను ప్రశంసించి,**
**సత్కరించిన 11వ సహాయక జిల్లా సెషన్ జడ్జ్ షేక్ సికిందర్ భాష**



**పెంటపాడు, మేజర్‌న్యూస్:** ఆరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలు మూడవ రోజుకు చేరాయి. ఈరోజు వ్యక్తిగత, జంట పోటీలు నిర్వహించారు. వ్యక్తిగత విభాగంలో భాగంగా ట్రెడిషనల్ యోగాసన, ఫార్వార్డ్ బెండ్ ఇండివిద్యువల్, బ్యాక్వర్డ్ బెండు ఇండివిద్యువల్, ట్విస్టింగ్ ఇండివిద్యువల్, ఆర్టిస్టిక్ యోగ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఐదు రకాల వయస్సు విభాగాలలో జరిగిన పోటీలలో మహిళలకు పురుషులకు వేరువేరు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 23 జిల్లాల నుంచి యోగ సాధకులు పాల్గొన్నారు. ఇప్పటివరకు యోగాసనాలలో ప్రతిభ కనబరిచిన 48 మంది బంగారు, వెండి పతక విజేతలను ప్రకటించారు. వీరందరికీ 11వ సహాయక జిల్లా మరియు సెషన్ జడ్జ్ షేక్ సికిందర్ భాష చేతుల మీదుగా ప్రశంస పత్రాలు జ్ఞాపికలు అందజేశారు. సికిందర్ భాష మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి నుండి దేశస్థాయికి, అక్కడనుండి ప్రపంచ స్థాయికి ఎదుగుతున్న యోగాను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు.

మనం మాట్లాడడం కూడా ఒక విధమైన యోగాయని తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక, సహాయ కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి మల్లికార్జున్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్, కాంపిటేషన్ మేనేజర్ కరిబండి రామకృష్ణ, నిర్వహణ డైరెక్టర్ రాఘవేంద్ర, అరా ఫౌండేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అపర్ణ ప్రసాద్, లయన్ ఎల్ ఐ సి త్రిమూర్తి, బాలగోపాల రామాంజనేయ రాజు, సుభద్ర, ద్వారంపూడి భాను ప్రసాద్, మల్లికార్జున రావు, సుజాత, నున్న నాగేశ్వరరావు, సూరిబాబు, ముత్యాల కృష్ణ, నరసింహారావు, వెంకటేశ్వర్లు, వై వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, తిరు పతి రాయి, త్రిమూర్తులు, కొత్త నాగరాజు యోగా బృందం పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన నోడల్ అధికారి



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని లిఖితపూడి, ఎల్బీ చెర్ల ఆరోగ్య కేంద్రాలను జిల్లా నోడల్ అధికారి డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాలలో రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు ఆరోగ్య కేంద్రాలకు వచ్చి వైద్య సేవలు చేయించుకునే వారి గురించి ఆరా తీశారు. ప్రధానమైన కేసులపై దృష్టి సారించాలని, వైద్యం కోసం కేంద్రాలకు వచ్చిన వారి పట్ల గౌరవంగా ప్రవర్తించాలని, వారికి అవసరమైన వైద్య సేవలను అందజేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా లభించే సేవలు గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆరోగ్య కేంద్రాల నిర్వహకులతో ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# నూజివీడు మండల బిజెపి అధ్యక్షుడిగా నక్కా నాగశివ



**నూజివీడు, మేజర్‌న్యూస్ :** నూజివీడు రూరల్ బిజెపి అధ్యక్షుడుగా నక్కా నాగశివ నియమితులైయ్యారు. శనివారం నూజివీడులో జరిగిన మండల పార్టీ సమావేశంలో ఈ మేరకు బిజెపి ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శులు గాదె రాంబాబు, నగరపాటి సత్యనారాయణ లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్బంగా బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం గాదె రాంబాబు, సత్యనారాయణలు మాట్లాడుతు సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై బిజెపి శ్రేణులు దృష్టి పెట్టాలని సూచించారు. అసంపూర్తిగా నిలిచిన పోలింగ్ బూత్ కమిటీల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. మండల కమిటీ నిర్మాణంలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలని సూచించారు. సెప్టెంబర్ 3న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ ఏలూరు రాకసెప్టెంబర్ 3 న ఏలూరు పర్యటనకు వస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ కు ఘన స్వాగతం పలికేందుకు నూజివీడు అసెంబ్లీ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని నాయకులు కోరారు.

నూజివీడు మండల పార్టీ అధ్యక్షుడు నక్కా నాగశివ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి.ఆర్.కె.రంగారావు,జిల్లా ఉపాధ్యక్షుడు బోను అప్పారావు, జిల్లా కోశాదికారి మాటూరి రవికాంత్, మండల పార్టీ ఇంచార్జ్ మల్లెపూడి రాజశేఖర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు దొడ్డా నాగరాజు, మాజీ మండల అధ్యక్షులు నక్కా శ్రీనివాసరావు,నెక్కలపు కృష్ణా రావు, అగిరిపల్లి మండల కన్వీనర్ సొంగ రంగారావు, మొగదాటి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బుర్రే శ్రీఖర్, అంబటి మల్లేశ్వరరావు,మరీదు శ్రీకాంత్, పర్వతనేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు రూ.కోటి బీమా

**మొదటిపేజి తరువాయి**

కాకినాడ జిల్లా పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంరద్భంగా స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వైద్య విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ప్రసంగించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే ఆలోచన చేస్తున్నాం.చెత్త నుంచి కంపోస్ట్ తయారు చేయడం, ప్లాస్టిక్ నియంత్రించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాం.'అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ క్రమంలో వైసీపీ తీరును ముఖ్యమంత్రి తీవ్రంగా ఎండగట్టారు. వైసీపీ విష ప్రచారాలు, ఫేక్ రాజకీయాలు చేస్తోందని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీ రాజకీయాలు, తప్పుడు విధానాలే సిద్ధాంతంగా వైసీపీ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. గడిచిన 10 ఏళ్లలో జరిగిన విష ప్రచారాలను, వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించారు. 2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే ఏకంగా ఇంటికి వెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారని, అక్కడికి రా..ఇక్కడికి రా..అంటూ వాళ్ల రాజకీయం కోసం వృద్ధులను ఎర్రటి ఎండలో తిప్పారు. 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి... దానికి చంద్రబాబు కారణం అని సొంత మీడియా ద్వారా ఊదర గొట్టారన్నారు. రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైసీపీ... అమరావతి మునిగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు.సంపద సృష్టితోనే సంక్షేమం సాధ్యమవుతుంది. సాధ్యమా అని అనుకున్న సూపర్ సిక్స్ హామీలు సాధ్యం చేసి చూపించాం. అర్హులందరికీ సంక్షేమం అందిస్తున్నాం. బీజేపీ, జనసేనతో కలిసి ఓవైపు రాష్ట్ర పునర్నిర్మాణం, మరోవైపు అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తున్నామన్నారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప తన నియోజకవర్గం కోసం ఏది అడిగినా కాదనకుండా చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంకా చెప్పాలంటే అడిగిన దానికంటే ఎక్కువే చేస్తానని అన్నారు. 'పెద్దాపురం, సామర్లకోటలో ఇంటింటికీ కుళాయి కోసం రూ.75 కోట్లు వ్యయం అవుతుందని చెప్పారు. అమృత పథకం కింద నిధులు మంజూరు చేసి రెండేళ్లలో పూర్తి చేస్తాం. పెద్దాపురంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణంతో పాటు డిగ్రీ కాలేజీ కూడా ఏర్పాటు చేస్తాం. పెద్దాపురంలో 15 మెగావాట్ల సామర్థ్యంతో రూ.330 కోట్లతో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. దీన్ని 18 నెలల్లో పూర్తి చేస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, కాకినాడ ఎంపీ ఉదయ్, స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప సహా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ పట్టాభి, మున్సిపల్ శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలతో ముచ్చటించి..

## మార్గదర్శులను సత్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

**మొదటిపేజి తరువాయి**

శ్రీ మట్టి ఆదినారాయణ ఆర్యవైశ్య సేవా సంఘం మట్టె శ్రీనివాసరావు, నెక్కంటి సీఫుడ్స్ ఎన్.వెంకట్రావు,దేవి సీఫుడ్స్ పీ. బ్రహ్మానందం, బ్లూఓషన్ ఎం.రవికాంత్‌లను సీఎం చంద్రబాబు ఈసందర్భంగా సత్కరించారు.పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం: పెద్దాపురం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న వై. వీర వెంకట సత్యనారాయణ, ముత్య దుర్గ లను సీఎం చంద్రబాబు నాయుడు సత్కరించి యాక్సిస్ బ్యాంకు ద్వారా ఇన్సూరెన్స్ పత్రాలను అందజేశారు.

# స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో అటల్ ఎఫ్‌డిపి కార్యక్రమం

**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**మండలంలోని సీతారాంపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్ ) కళాశాలలో ఐటి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏఐసిటి ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ విభాగంలో "ఏఐ పవర్ సైబర్ ట్రీట్ ఇంటెలిజెన్స్ ద రోల్ ఆఫ్ జనరేటివ్ ఏఐ ఇన్ మోడ్రన్ సెక్యూరిటీ" అనే అంశముపై ఆరు రోజులు పాటు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమం ఈనెల 18న ప్రారంభమై శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి 174 మంది ప్రతినిధులు,దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుంచి ఫ్యాకల్టీ మెంబర్లు ,పరిశోధకులు ,వివిధ రాష్ట్రాల నుండి పరిశ్రమని పుణులు పాల్గొన్నారు.కళాశాల చైర్మన్ కె వి సత్యనారాయణ , కోశాధికారి కొండవీటి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. సురేష్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.గోపీచంద్ పాల్గొన్నారు. కోఆర్డినేటర్లుగా డాక్టర్ ఆర్.వి.వి. ఎస్.వి. ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సిహెచ్.ఆర్. కే.రాజు వ్యవహరించారు.

# పల్లెల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలి

## – కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** పల్లెలు పరిశుభ్రతగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఎమ్మెల్యే అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీని శుభ్రం చేశారు. దోమల నివారణకు ఆయిల్ బాల్స్ డ్రైనే జిలో వదిలారు.అనంతరం ర్యాలీ చేపెట్టారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని నినాదాలు చేశారు. అలాగే పలువురు గృహిణిలు, షాప్ యజమానులతో ఎమ్మెల్యే మాట్లాడారు. చెత్తాచెదారం డ్రెయినేజీ లు,రోడ్లు ప్రక్కన ఎక్కడ పెడితే అక్కడ వేయకూడదని ఇంటికి వచ్చే పారిశుద్ధ కార్మికులకు అందివ్వాలని సూచించారు. ఇంటింటికి చెత్త సేకరణకు గ్రామపంచాయతీ వారు తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే మహిళలకు వివరించారు.అలాగే మానవహారం నిర్వహించి ప్రభుత్వం జారీ చేసిన ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ పల్లెల పరిశుభ్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, అందుకనే ప్రతినెల మూడో శనివారం పారిశుద్యానికి ప్రత్యేక దృష్టి పెట్టి ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటింటికి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుందో ఎమ్మెల్యే వివరించారు. అలాగే ఈ పారిశుధ్య నిర్వహణకు పాటుపడుతున్న కార్మికులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. తొలుత ఎమ్మెల్యే బండారుకు సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, గ్రామ కార్యదర్శి ఎల్.దుర్గా ప్రసాద్‌లు శాలువాలతో సత్కరించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుడుపూడి శ్రీనివాస్, కూటమి నాయకులు కె.వి.సత్యనారాయణ రెడ్డి,గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, కొప్పిశెట్టి ప్రసాద్, కొవ్వూరి కృష్ణారెడ్డి, కొవ్వూరి అచ్చిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, ఎంపీడీవో ఇ.మహేశ్వరావు, డిప్యూటీ ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో మానసిక ఉల్లాసం




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశు భ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే మానసిక ఉల్లాసం కలుగు తుందని ఎంపీడీవో బి.కే.ఎస్. ఎస్. వెంకట్ రామన్ సూచించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ర్యాలీ గ్రామంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి టి.రాజేశ్వరరావు, జడ్పిటిసి బోనం సాయిబాబా, సర్పంచ్ కొడమంచిలి లక్ష్మితో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన పెంచి పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని, పరిశుభ్రతతోనే ఆరోగ్యం వస్తుందని, ప్రతి వ్యక్తి బాధ్యతగా తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సమాజం మొత్తం కలిసి కృషి చేస్తేనే రాష్ట్రం నిజమైన స్వర్ణ ఆంధ్రగా మారుతుందని, గ్రామంలోని పలు దుకాణాలలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని, పాఠశాలలలో విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో ద్వారా సరైన విధంగా చేతులు కడుక్కోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ డి.చిన్న అబ్బులు, కార్యదర్శి జె.సాయిరాం రెడ్డి పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవస్వామి అభివృద్ధి పనులకు విరాళాలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శనివారం హన్మకొండకు చెందిన తేజావత్ నిఖిల్ కుటుంబ సభ్యులు రూ.10,010లు; గుంటూరు జిల్లా, కాకుమాను మండలం కొండపాటూరుకు చెందిన రావిపూడి వెంకట సుబ్బారావు, సుశీల దంపతులు ర్యాలి రూ.10,116లు; రాజమహేంద్రవరంకు చెందిన చింతా శ్రీనివాసరెడ్డి, కనకదుర్గ దంపతులు రూ.11,106లు విరాళంగా అందించారు. దాతలకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం అందించారు.

# జెఎన్టీయుకెలో మాన్సూన్ హైజీన్ కార్యక్రమం







**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జేఎన్టీయూకే వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ఆదేశాల మేరకు 2025 ఆగస్టు 23న మాన్సూన్ హైజీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) యూనిట్ల ఆధ్వర్యంలో, డాక్టర్ జి.శ్యామ్ కుమార్, జేఎన్టీయూకే ఎన్ఎస్–ఎస్ కో–ఆర్డినేటర్, ఎన్.రమణాజి, ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎమ్.వి.ఎస్.వి.కిరణ్మయి, ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ పి.వీరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ యూనిట్–3 ప్రోగ్రామ్ ఆఫీసర్ ల పర్యవేక్షణలో జరిగింది. సందర్భంగా వర్షాకాలంలో పరిశుభ్రత మరియు హైజీన్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన కల్పించి, కళాశాల పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడటానికి అందరినీ ప్రోత్సహించారు. "స్వచ్ఛ ఆంధ్ర" లక్ష్యాలకు అనుగుణంగా పచ్చదనం, పరిశుభ్రత మరియు ఆరోగ్యకర వాతావరణం కోసం సామూహిక బాధ్యతను వివరించారు.

ఈ సందర్భంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, మనమందరం కలసి మంచి హైజీన్ అలవాట్లను పాటించి, వ్యర్థాలను తగ్గించి క్లీనర్, గ్రీనర్, హెల్తియర్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములం కావాలని తెలిపారు. ప్రభుత్వ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మా కళాశాల కూడా సామాజిక బాధ్యతతో ముందడుగు వేసిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్. మోహనరావు, ప్రిన్సిపాల్, యూసిఈకే జేఎన్టీయూకే, ప్రొఫెసర్ జి.వి.ఎస్.ఆర్.దీక్షితులు వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్), ప్రొఫెసర్ ఎం.స్వరూప రాణి, వైస్ ప్రిన్సిపాల్ (అకాడెమిక్స్), విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన వెంకన్న ఆలయం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా, కోరిన కోర్కెలు తీర్చేదైవంగా విరాజిల్లు తున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం శనివారం భక్తుల గోవింద నామ స్మరణతో మార్మోగింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నాను డితో రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం, మంత్రపుష్పం, పుణ్యావచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. శనివారం స్వామివారి ఆదాయం రూ.58 లక్షలు సమకూరింది. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా

**ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా॥ సుగుణారెడ్డి**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ సుగుణా రెడ్డి ఎన్నిక అయ్యారు. ఈ నెల 20వ తేదీన నైనిటాల్‌లో జరిగిన ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్‌కు ఎన్నికలు నిర్వహించగా, ఆలిండియా ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజీవ్ మెహతా, పలు రాష్ట్రాల ఫెన్సింగ్ ప్రతినిధులు, ప్రెసిడెంట్‌లు మరియు సెక్రటరీలు పాల్గొనగా డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డిని ఏకగ్రీవంగా ఆలిండియా ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఫెన్సింగ్ జాతీయస్థాయిలో మంచి స్థానంలో నిలిచేలా తమ వంతు కృషి నిరంతరం చేస్తానని, తనపై వున్న నమ్మకంతో ఇంతటి బృహత్తర బాధ్యత అప్పగించినందుకు, తన సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు. ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పదవిని అందుకున్నందుకు డాక్టర్ సుగుణారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీ ప్రసన్న



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాకినాడ నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న నియమితులయ్యారు. శుక్రవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఈమె పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ కాకినాడ నగరంలో కార్పొరేటర్‌గా పనిచేస్తున్న సమయంలో నగరపాల సమావేశంలో ప్రజా సమస్యలను లేవనెత్తి వాటి పరిష్కారం కోసం కృషి చేశానన్నారు. తనపై నమ్మకంతో పార్టీ రాష్ట్ర బాధ్యతలు అప్పగించినందుకు తన వంతు ఎనలేని ప్రయత్నం చేసి సమస్యలను రాష్ట్ర అధినాయకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు లక్ష్మీప్రసన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

# రంపచోడవరం ఆదివాసీ జిల్లా ఏర్పాటుకు డిమాండ్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం కేంద్రంగా మొదటి రంప పితూరు నాయకుడు కారం తమ్మన్నదొర పేరుతో ఆదివాసీ జిల్లా ఏర్పాటు చేయాలని, సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకులు డిమాండ్ చేసారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాసు అధ్యక్షతన రంపచోడవరంలో ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కంగల శ్రీనివాసు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంలో ఏజెన్సీ ప్రాంత పర్యటనకు వచ్చిన సి.ఎం చంద్రబాబు నాయుడు రంపచోడవరం కేంద్రంగా ఆదివాసీలకు ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. పూర్వపు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల 5వ షెడ్యూల్డ్ ప్రాంతాలు, పోలవరం ముంపు మండలాలు, పరిసర మండలాల పరిధిలోని ఆదివాసీ గ్రామాలు కలిపి కారం తమ్మన్న దొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్నదొర జిల్లాను ఏర్పాటు చేసి సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పరిపాలనా సౌలభ్యం లక్ష్యంగా జిల్లాల పునర్విభజనను ఆదివాసీ సమాజం స్వాగతిస్తుందని, అనేక తరాలుగా ప్రత్యేక పాలన కోసం అనేక పోరాటాల చేసిన చరిత్ర ఆదివాసీలదని పేర్కొన్నారు. రంపచోడవరం నియోజకవర్గాన్ని రాజమండ్రిలో కలిపితే జనరల్ అడ్మినిస్ట్రేషన్ వల్ల 5వ షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఆదివాసీలకు భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రతేక ఆదివాసీ హక్కులు, చట్టాలు అమలు చేయడం కష్టమవుతుందని, దీనివల్ల ఆదివాసీలందరూ తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ హక్కులు, చట్టాలు నిర్వీర్యం అయిపోయే పరిస్థితి ఉండడం వల్ల 5వ షెడ్యూల్‌లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంతో ప్రత్యేక ఆదివాసీ జిల్లా చేయడమే సరైన పరిష్కారం అని, తూర్పు ఏజెన్సీ రంపచోడవరానికి ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. ఎంతో మంది ఆదివాసీ పోరాట వీరులు నడయాడిన భూభాగమని, అటువంటి ఘన చరిత్ర కల్గిన రంపచోడవరాన్ని విస్మరించడం తగదని, రంప పితూరు చరిత్రకు ఆద్యుడు మొదటి ఆదివాసీ పోరాట యోధుడు కారం తమ్మన్న దొర పేరిట ఆదివాసీలకు మరో ఆదివాసీ జిల్లా ఏర్పాటు చేసి ఆదివాసీ హక్కులు, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ నేతలు మట్ల కృష్ణారెడ్డి, తెల్లం శేఖర్, పొడియం పండుదొర, పల్లాల రాజకుమార్ రెడ్డి, మడకం ప్రసాద్ దొర, చవలం శుభ కృష్ణ, పండ పవన్ కుమార్ దొర, పొడియం శ్రీను బాబు, కర్రి సన్యాసి రెడ్డి, కత్తుల రమణ రెడ్డి, కారం రామన్నదొర పాల్గొన్నారు.

# పీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందజేత



కాకినాడ, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారునికి వైద్య సహాయం కోసం మంజూరైన పీఎం రిలీఫ్ ఫండ్ సహాయాన్ని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ శనివారం లబ్ధిదారునికి అందజేశారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం, గండేపల్లి గ్రామానికి చెందిన కటకం వెంకటరమణ హెర్నియా, హిమోఫిలియా వ్యాధులతో బాధపడుతూ చికిత్స కోసం వెల్లూరులో సిఎంసి ఆసుపత్రిలో చేరగా వైద్యానికి 6 లక్షల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు తెలుపగా, నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటరమణ అంత ఖర్చు భరించే స్తోమత లేకపోవడంతో సహాయం కోసం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను సంప్రదించగా, వెంటనే స్పందించిన ఆయన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని పిఎం రిలీఫ్ ఫండ్‌కు లేఖ రాయగా 6 లక్షలు మంజూరయ్యాయి. శనివారం కాకినాడ క్యాంప్ కార్యాలయంలో సహాయనిధి పత్రాన్ని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ కుటుంబ సభ్యులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలను ఉద్ధృతం చేయాలి - సిపిఎం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలపై పోరాటాలను ఉదృతం చేయాలని సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శనివారం సిపిఎం కాకినాడ జిల్లా పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతి కాకినాడ సుందరయ్య భవన్‌లో జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు ఈ క్లాస్‌లకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చి మతోన్మాదంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని విచ్చిన్నం చేస్తూ ప్రైవేటీకరణను వేగవంతం చేస్తూ జాతి సంపదను కొద్దిమంది బడా కంపెనీలకు దారాదత్తం చేస్తోందని విమర్శించారు. అంబానీ, అదాని తదితర కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు రాయితీ ఇస్తూ ప్రజలపై భారాలను మోపుతున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ముక్కముక్కలుగా చేస్తూ కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్ష పార్టీ సాధ్యం చూస్తూ సహకరిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమాలు చేయాలని, ప్రతి పార్టీ సభ్యుడు ప్రజల తోడ్పాటుతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఈనెల 28న ప్రతిజ్ఞా దినంగా జరపాలని తెలిపారు. విద్యుత్ యూనిట్ లు పెరగకపోయినా బిల్లులు ఎందుకు ఎక్కువగా వస్తున్నాయో డిస్కమ్‌లు ప్రజలకు వివరణ ఇవ్వాలని అయన డిమాండ్ చేసారు. ఖరీఫ్ సీజన్లో యూరియా కొరత ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని రైతులకు ఎరువుల సరఫరా చేయాలని కోరారు. పంటల భీమా సరిగ్గా అమలు చేయడం లేదని అయన విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దువ్వ శేషబాబ్జి, జి. బేబీరాణి, కె.ఎస్.శ్రీనివాస్, ఎం.రాజశేఖర్, పలివెల వీరబాబు, సిహెచ్. రాజకుమార్, సిహెచ్. రమణి, నీలపాల సూరిబాబు, టి.ఈశ్వరరావు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు. తొలుత కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం నాయకుడు వి.అచ్యుతానందన్, సిపిఐ మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి, పచ్చిమ బెంగాల్ మాజీ మంత్రి దీపక్ బాకువా మృతి పట్ల సమావేశం సంతాపం వ్యక్తం చేసి జోహార్లు అర్పించింది.

## గణపతి ఉత్సవాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి

**- ఎస్సై చిన్న బాబు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** త్వరలో నిర్వహించనున్న గణపతి ఉత్సవాలు, మండపాలు, నిమజ్జమునకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా పొందాలని జడ్డంగి ఎస్ ఐ చిన్న బాబు అన్నారు. జిల్లా ఎస్పీఆదేశాల మేరకు ప్రభుత్వం ఇచ్చిన సూచనలను ఖచ్చితంగా పాటిస్తూ గణపతి ఉత్సవాలు నిర్వహించవలసిందిగా ఆయన కోరారు. అధికారిక ప్రభుత్వ వెబ్సైట్ లో హెచ్టి:// గణేష్ ఉత్సవ్. ఎన్ ఈ టి) లో అన్ని వివరాలు పొందుపరిచి ఎటువంటి రుసుము చెల్లించుకుండా అనుమతులు తీసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీలు ముందుగా ఆన్‌లైన్ ద్వారా అనుమతి పొందాలి. అనుమతి లేకుండా ఎక్కడా గణపతి విగ్రహాలు ప్రతిష్టించరాదు. విగ్రహాల ఎత్తు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉండాలని. మండపాలు రోడ్డు రవాణాకు అడ్డంకిగా లేకుండా ఏర్పాటు చేయాలని అగ్నిమాపక సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు సురక్షితంగా ఉండాలని, గణేశుని నిమజ్జం లో ఊరేగింపులు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్ణయత గడువులో పూర్తి చేయాలన్నారు. డీజే సౌండ్స్, అధిక శబ్దం, మద్యం సేవించడం, ర్యాలీలో రౌడీష్ ప్రవర్తనకు పాల్పడరాదని,విగ్రహాల నిమజ్జనం కోసం గుర్తించిన చెరువులు/కాలువలు/ఘాట్‌లను మాత్రమే ఉపయోగించాలన్నారు. పోలీసుల సూచనలను పాటించాలని విభేదాలు, వివాదాలు రాకుండా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో ఉండాలని. గణపతి ఉత్సవాలు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా జరుపుకోవాలని మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో పాల్గొనాలని ఎస్సై చిన్న బాబు విజ్ఞప్తి చేశారు

## మాజీ మంత్రి కన్నబాబుని పరామర్శించిన మాజీ మంత్రులు

**- కురసాల సత్యనారాయణకు నివాళి అర్పించిన మాజీ మంత్రులు అంబటి, పినిపే, పోతిన**



**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి ఆ కుటుంబాన్ని మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పిలిపే విశ్వరూప్, వైసీపీ నాయకులు పోతిన మహేష్ లు కన్నబాబు, అయన సోదరుడు కళ్యాణ్ కృష్ణలను పరామర్శించి కురసాల సత్యనారాయణ చిత్రపటానికి నివాళులుఅర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అందరి తోను ఆప్యాయంగా పలుకరించే మంచి వ్యక్తి బాబాయ్ మన మధ్య లేకపోవడం బాధాకరమని కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తపరుస్తు న్నామన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తోను ముఖ్యమంత్రి చంద్రబాబు ముచ్చట్లు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజవ ర్గంలో పెద్దాపురంలో స్వచ్ఛంధ్రా కార్యక్ర మంలో పాల్గొనడానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూతోను, జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్‌తోను ముచ్చరించారు. ముఖ్యంగా పుష్కర అంతర్భాగం తాళ్లూరు లిఫ్ట్ కు 52 కోట్లు నిధులు మంజూరు చేసి క్యాబినెట్ ఆమోదం చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు తండ్రి కొడుకులు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జ్యోతుల నవీన్ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను ప్రశంసించారు. ముఖ్యంగా వందలాదిమంది ఆటో డ్రైవర్లకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించినందుకు అభినందించారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించుకున్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

**– కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి 65 యూనిట్ల రక్తాన్ని అందించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్.నాయుడు తెలియజేశారు.

ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా ఆత్మీయ హాస్పిటల్ డాక్టర్ శిరంగు దొరబాబు, కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ విచ్చేసి విద్యార్థులకు రక్తదానం పైన అవగాహన కల్పించారు. అలాగే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వైద్యులు డాక్టర్ అనిల్ అద్భుతమైన సహకారం అందించారు. ఈ శిబిరంలో 65 మంది విద్యార్థులు రక్తదానం చేసారని అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు, రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ వ్యవస్థాపకులు, కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం చేయడం వల్ల రక్త కణాలు పొందిన వ్యక్తికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా దాత ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, మానవ రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, రక్తం శరీరమంతటికీ ఆక్సిజన్ మరియు పోషకాలను తీసుకువెళుతుందని, రక్తం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది మరియు గాయాలను నయం చేయడానికి సహాయపడుతుందని,మన శరీరంలో ఎర్ర రక్త కణాలు దాదాపు 120 రోజులు జీవిస్తాయని రక్తదానం చేయడం వల్ల మీ బలం తగ్గదని, కనీసం 18 సంవత్సరాలు నిండి, 50 కిలోల బరువు ఉండి, ఆరోగ్యంగా ఉన్న ఎవరైనా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు.

ఆత్మీయ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ శిరంగు దొరబాబు మాట్లాడుతూ" రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడటంతో పాటు, దాతలకు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని, రక్తదానం చేయడం ద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, రక్తపోటు తగ్గుతుందని, అదనపు కేలరీలు బర్న్ అవుతాయని, కొలెస్ట్రాల్ తగ్గుతుంది మరియు ఒత్తిడి తగ్గి మానసిక శ్రేయస్సు పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని, సీనియర్ వాలంటీర్ శ్రీ కళ్యాణ్, కాకినాడ ఐడిఏ సభ్యులుమరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు, బహుళంతస్తులు వెలుస్తున్నా పట్టించుకోరా?



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాల విషయంలో అసలు ఏం జరుగుతుందో అర్థం కావట్లేదని, అధికారులు ఇదివరకే అక్రమ కట్టడాలని గుర్తించి తొలగిస్తే మళ్లీ ఏమాత్రం భయం లేకుండా రంపచోడవరం ఏజెన్సీ మండల కేంద్రాల్లో నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు పెట్రేగిపోతున్నాయని, ఇదంతా స్థానిక రెవెన్యూ, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరుగుతుందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మండిపడ్డారు. జరుగుతున్న నాటకీయ పరిణామాలను చూస్తుంటే బూజు పట్టిన ఇళ్లను ప్రభుత్వం తన సొంత ఖర్చులతో తొలగించి, ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాలు కట్టుకోండని పర్మిషన్ ఇచ్చినట్లుందని ఆయన ఎద్దేవా చేశారు. ఎప్పటికప్పుడు అక్రమ కట్టడాలు ఎక్కడ నిర్మించబడుతున్నాయో గుర్తించి వాటికి నోటీసులు ఇచ్చి, తొలగిస్తూ ఉండాలని కానీ రంపచోడవరంలో ఆక్రమణలు తొలగింపు అధికారులు ఏం చర్యలు తీసుకుంటున్నారో అర్థం కావట్లేదని, గోడను కూలిస్తే అవతల వ్యక్తి ఇల్లే కట్టేసుకుంటున్నాడని, ఇంటిని కూలిస్తే ఆ వ్యక్తి రెండంతస్తుల బిల్డింగ్ కట్టుకుంటున్నాడని ఆయన ఈ సందర్భంగా అధికారులకు గుర్తు చేశారు. మొన్న అంబేద్కర్ సెంటర్లో ఒక వ్యక్తి రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలు కడుతున్నారని పత్రికాముఖంగా తెలియజేశామని, దీనిపై అధికారులు చర్యలు తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కానీ మరలా రంపచోడవరం మెయిన్ రోడ్డులో బహుళంతస్తు బిల్డింగు నిర్మాణం జరుగుతుందని, దీనిపై అధికారులు తక్షణమే స్పందించాలని ఆయన అధికారులను కోరారు. బహిరంగంగా అక్రమ కట్టడాలు కడుతున్నా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న రెవిన్యూ, పంచాయతీ అధికారులపై రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక రంపచోడవరం లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోను అధికారులు అక్రమ కట్టడాలు తొలగించిన చోటే మళ్లీ కొత్త కట్టడాలు వేలుస్తున్నాయని, ఈ విషయాన్ని పదేపదే అధికారులకు లిఖితపూర్వకంగా గుర్తు చేసినట్లు ఆయన తెలియజేశారు. చాలా చోట్ల అధికారులు నోటీసులు ఇచ్చి తొలగించకుండా గిరిజనేతర్లు దగ్గర నుండి సొమ్ము తీసుకొని అక్రమ కట్టడాలకు కొమ్ముకాస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు ప్రభుత్వ ఆదేశాలు, న్యాయస్థానాల ఆదేశాలు ధిక్కరిస్తుంటే ఇక నాన్ ట్రైబల్స్ ఎందుకు చూస్తూ ఉంటారని వారు ఇదే అదునుగా చేసుకొని ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ అక్రమ కట్టడాలు వ్యాపారాలు విచ్చలవిడిగా కట్టుకొని చేసుకుంటారని ఆయన మండిపడ్డారు. తొలగించిన అక్రమ కట్టడాలు మళ్లీ రీకన్స్ట్రక్షన్స్ చేస్తున్నవారిపైన, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ, పంచాయతీ అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కుంచాల కైవల్యకి మంత్రి కందుల అభినందనలు

నిడదవోలు, మేజర్ న్యూస్ : నిడదవోలుకు చెందిన విద్యార్థిని కుంచాల కైవల్యా రెడ్డి నాసా ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం(ఐఏఎస్పీ)కి ఎంపిక కావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఘనత సాధించిన సందర్భంగా కుంచాల కైవల్యరెడ్డి శనివారం మంత్రి కందుల దుర్గేష్‌ను నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. కైవల్య సాధించిన విజయాలను, వచ్చిన అవార్డులను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా తాను సాధించిన రికార్డులను కైవల్య మంత్రి దుర్గేష్ కు వివరించగా చిన్న వయస్సులోనే ప్రతిభ చాటుకొని పదుల సంఖ్యలో రికార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో ఏపీ తరపున చిన్నప్రాయంలోనే గుర్తింపు తెచ్చుకున్న చిన్నారిని అభినందిస్తూనే వ్యోమగామి కావాలన్న చిన్నారి కల నెరవేరాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. అంతరిక్ష రంగంలో ఆసక్తితో రెండు గ్రహశకలాలను కనుగొనడం , ఇస్రో వారు నిర్వహించిన పలు పోటీలలో బహుమతులు అందుకోవడం , బహుముఖ ప్రజ్ఞతో మూడు ప్రపంచ రికార్డులతోబాటు పలు అవార్డులు సొంతం చేసుకున్న కైవల్యను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో



ఖగోళ శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవల ందించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ పోగ్రామ్‌కు ఎంపికైన 15 - 25 ఏళ్ల మధ్య వయసున్న 60 మంది విద్యార్థుల్లో కైవల్య ఒకరని, గతంలోనే 118 మూలకాలున్న ఆవర్తన పట్టిక(పీరియాడికల్ టేబుల్)ను బ్లాక్సలో 38 సెకన్లలో అమర్చి ఇంటర్నేషనల్ వండర్ ఆఫ్ బుక్ రికార్డ్స్ సాధించిన కైవల్యను ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు.

# బాలుర పర్యవేక్షణ గృహంలో సివిల్ జడ్జ్ తనిఖీలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** శనివారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మి ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించి వసతులు, సౌకర్యాలను సమీక్షించారు. ఆమె అక్కడ ఉన్న బాలురతో మాట్లాడి వారి పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ విద్యలో దృష్టి పెట్టాలని సూచించారు. క్రమశిక్షణ, సహనం వంటి లక్షణాలు వ్యక్తిత్వ అభివృద్ధికి అత్యంత అవసరమని, వాటిని అలవర్చుకుంటే మంచి స్థాయికి చేరుకోవచ్చని ఆమె తెలియ చేశారు. అదే విధంగా ఉచిత న్యాయ సహాయం పొందడం ప్రతి ఒక్కరి హక్కు అని ఆమె స్పష్టం చేశారు. వసతి గృహంలో ఎటువంటి సమస్యలు ఉన్నా లేదా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను నేరుగా సంప్రదించమని డిఎల్ఎస్ఏ కార్యదర్శి సూచించారు.

# ప్రజా వేదిక వద్ద స్టాల్స్‌ను పరిశీలించిన సీఎం చంద్రబాబు



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** –స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక ప్రాంగణానికి ముఖ్య మంత్రి చంద్రబాబు విచ్చేశారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. రీ–సైక్లింగులో భాగంగా చేపడుతున్న ఉత్పత్తుల గురించి చంద్రబాబు ఆరా తీశారు. రీ–సైక్లింగ్ ఉత్పత్తులు చేసే కంపెనీలను సర్క్యులర్ ఎకానమీలో భాగంగా ప్రోత్సహించాలని చంద్రబాబు సూచన చేశారు. తొమ్మిదో తరగతి విద్యార్థినులు రూపొందించిన ఓ ప్రాజెక్టును ముఖ్యమంత్రి పరిశీలించారు. డ్రై వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్, మెటల్ వేస్ట్‌గా చెత్తను వేరు చేసేలా ప్రాజెక్టు విద్యార్థినులు రూపొందించారు. విద్యార్థినులను సీఎం చంద్రబాబు అభినందించారు. సముద్రపు నాచుతో చేసే ఉత్పత్తుల స్టాల్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. సముద్రపు నాచుతో ఏయే రకాలను ఉత్పత్తి చేస్తున్నారని చంద్రబాబు ఆరా తీశారు. బయో డిజీల్, కాస్మోటిక్స్ వంటి ఉత్పత్తులను తయారు చేస్తున్నామని నిర్వాహకులుతెలిపారు. సముద్రపు నాచుతో మహిళలకు ఉపాధి కల్పించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.ఈ మేరకు శిక్షణ ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో సముద్రపు నాచుతో ఉత్పత్తులు చేపట్టే విషయంలో శిక్షణ పొందిన మహిళలతో వర్చువలుగా ముఖ్యమంత్రి మాట్లాడారు. తమకు ఉపయోగపడే చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని సీఎంకు మత్స్యకార మహిళలు ధన్యవాదాలు తెలిపారు.

# మహిళలకు ఐరన్ మాత్రలు పంపిణీ

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, ప్రభుత్వ కార్యా లయాల్లో పనిచేస్తున్న 20-49 ఏళ్ల వయసున్న ఉద్యోగి నులకు, మహిళా సిబ్బందికి ఐరన్ మాత్రలు పంపిణీ చేస్తునట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. వెంకటేశ్వరరావు తెలిపారు.శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో, వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ ఉద్యోగినులకు, మహిళా సిబ్బందికి ఐరన్ మాత్రలు పంపిణీ చేసి, వారు తీసుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. వారానికి ఒకసారి ఐరన్ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల ఉద్యోగినులకు, మహిళా సిబ్బందికి ఆరోగ్య సిబ్బంది ద్వారా ఐరన్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని డా.కె.వెం కటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా.పి.కోమల, కొవ్వూరు డిప్యూటీ డీఎం & హెచ్ఓ డా.సంధ్య, ప్రోగ్రాం అధికారులు డా. శ్రీవల్లి, డా. మౌనిక, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీమతి తారాకుమారి, డిప్యూటీ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ టి. సత్యవతి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అవసరాన్ని మించి యూరియా వాడకూడదు





– పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :**రైతులు అవసరానికి మించి యూరియాను వినియోగించకుండా, క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి వ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా యూరియా వినియోగం, లభ్యత, సరఫరా స్థితి పై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 21 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వినియోగించగా, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటికే 26,464 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందంటూ ఇండెంట్ సమర్పించారని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచనల ప్రకారం, ఈ సీజన్‌లో కేవలం 1,500 ఎకరాల్లో మాత్రమే వరి సాగు పెరిగిన నేపథ్యంలో, సుమారు 5,000 మెట్రిక్ టన్నుల అదనపు యూరియా అవసరం ఎందుకు అంటూ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. ఇప్పటివరకు 18,588 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు, ప్రైవేట్ ఎరువుల దుకాణాలు, రైతు సేవా కేంద్రాలు, సహకార సొసైటీలలో 2,405 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గత సంవత్సరం వినియోగించిన మొత్తంలో దాదాపు 80 శాతం యూరియాను ఇప్పటికే సరఫరా చేసినట్లు, ఇంకా రెండు నెలల పంట కాలం ఉన్నందున అవసరానికి అనుగుణంగా సరఫరా కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు.

అవసరానికి మించి యూరియా వాడకం భూసారాన్ని దెబ్బతీస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. యూరియాను ఇతర ఎరువులు లేదా పురుగు మందులు కొనుగోలుకు బలవంతం చేసి అమ్మే దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఇతర శాఖల అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సహకార సొసైటీల నుంచి వచ్చే యూరియా ఇండెంట్లను క్షేత్రస్థాయి నిజమైన అవసరాలతో సరిపోల్చి ధృవీకరణ చెయ్యాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు వరి సాగు మరియు ఉద్యాన పంటలకు అవసరమయ్యే యూరియా పరిమాణాలను వేర్వేరుగా నిర్ధారించి, వాటికి అనుగుణంగా ప్రత్యేక ఇండెంట్లు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కొంతమంది రైతులు అధిక పరిమాణంలో యూరియాను నిల్వ చేసుకోకుండా, ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రైతు వద్ద ఆయన సాగుచేసే విస్తీర్ణానికి తగినంత స్టాక్ మాత్రమే ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎవరైనా అధికంగా నిల్వ చేసిన పక్షంలో, పోలీసు మరియు రెవెన్యూ అధికారులతో కలిసి సంబంధిత యూరియాను సీజ్ చేసి, అవసరమైన రైతులకు తిరిగి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం కొన్ని మండలాలకు ఇప్పటికే ఎక్కువ యూరియా చేరిందని, కావున అవసరం లేకుండా యూరియా అడగొద్దని అధికారులకు సూచించారు. ఆగస్టు 25న జిల్లాకు 2,000 మెట్రిక్ టన్నుల యూరియా చేరనుండగా, ఇప్పటికే అధికంగా సరఫరా చేసిన మండలాలను మినహాయించి, వాస్తవ పరిస్థితుల్లో అవసరమైన మండలాలకు ప్రాధాన్యతతో కూడిన సరఫరా విధానం ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, ఏపీ ఎంఐపీ పిడి ఏ దుర్గేష్, జిల్లా మత్స్య అధికారి టి. నిర్మలా కుమారి, ఉద్యానవన శాఖ అధికారి ఎన్ . మల్లికార్జునరావు, మండల వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబుని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన రైతు కూలీ సంఘం పల్లపు వీధి

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబునిజగ్గంపేట పల్లపు వీధి రైతు కూలీ సంఘం అధ్యక్షులు బండారు నాని ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేసి అభినందించారు. ఈ సందర్భంగా బండారు నాని మాట్లాడుతూ మా అభిమాన యువ నాయకులు జీను మణిబాబు జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఆయన మర్యాదపరంగా కలిసి సత్కరించామని ఆయన నాయకత్వంలో పనిచేసే మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేసి ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందవలసిన సంక్షేమ కార్యక్రమాలు అందించే చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు సత్తిబాబు, సుంకర పాపారావు,



గునుకుల బాలాజీ, నున్నం గోవిందు, డెక్క శ్రీను, కొల్లు అప్పారావు, డెక్కా సత్తిబాబు, సుంకర శ్రీను, మాసవరపు కృష్ణ, డెక్క కృష్ణ, డెక్క రాంబాబు, కాసా సత్తిబాబు, పి శివ, రాహుల్, వేన్నపు రాజు, ఆదిమూలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం నియంత్రణ, వ్యాపార పరిపాలనలో సమగ్ర మార్పులకై కొత్త బార్ పాలసీ అమలు

– ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మద్యం నియంత్రణ, వ్యాపార పరిపాలనలో సమగ్ర మార్పులు తీసుకురావడం లక్ష్యంగా కొత్త బార్ పాలసీని అమల్లోకి తెచ్చిందని ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరం నార్త్ జోన్ కార్యాలయంలో రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం జిల్లాల ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్లు, సూపరింటెండెంట్లు, స్టేషన్ సి.ఐలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త పాలసీ ప్రకారం బార్ లైసెన్సుల మంజూరులో ఆన్‌లైన్ విధానం అమలు చేస్తూ, ఎంపిక విధానంలో పారదర్శకత పాటిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 840 బార్లలో పది శాతం కల్లు గీత కార్మికులకు కేటాయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. లైసెన్స్ ఫీజులను 70 నుంచి 50 శాతానికి తగ్గించామని, వాటిని ఆరు వాయిదాల్లో చెల్లించవచ్చని తెలిపారు. 26వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు స్వీకరిస్తారని, 28న కలెక్టర్ల ద్వారా లాటరీ నిర్వహించి సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ అమల్లోకి వస్తుందని వివరించారు. “నవోదయం 2.0” కార్యక్రమంపై కూడా డైరెక్టర్ సమీక్ష జరిపారు. సారా వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, మూడు కన్నా ఎక్కువ కేసులు ఉన్నవారిపై ౹ాణ చట్టం అమలు చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక చైతన్య సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. సారా బాధితులకు కౌన్సెలింగ్, డీ–అడిక్షన్ సెంటర్ల వినియోగం, ఉచిత వైద్య సహాయం అందించాలని సూచించారు. 14405 టోల్ ఫ్రీ నంబర్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం జిల్లాల్లో విస్తృత దాడులు నిర్వహించి సారా రహిత జిల్లాలుగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చైతన్య మురళీ, అసిస్టెంట్ కమిషనర్ రేణుక, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు చి.లావణ్య, ఎస్‌కెవిడి ప్రసాద్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు నాగ రాహుల్, రామకృష్ణ, మూడు జిల్లాల సి.ఐలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదిన వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల శ్రీ ఇనుప కోళ్ల రాఘవరావు మెమోరియల్ శాఖా గ్రంథాలయంలో ఆగస్టు 23వ తేదీ శనివారం ఆంధ్ర కేసరి ఆంధ్ర రాష్ట్రమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చదవరులు గ్రంథాలయాధికారి ఎం వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయాధి, కారి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి ఎదురు నిలిచి పోరాడిన విధానాన్ని వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ ప్రకాశం పంతులుని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేయడమైనది. ఈ సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరూ టంగుటూరు ప్రకాశం పంతులు సేవలను స్మరణకు తెచ్చుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

## బంగారు కుటుంబాలతో ముచ్చటించి.. మార్గదర్శులను సత్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జీరో పావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ప్రజా వేదిక వద్ద నందిక మార్తా, యండమూరి ఏసమ్మ, రాజారపు వీరలక్ష్మి, కడగాల గౌరీ, కోసి ఉదయ్ కుమారి, పలివెల వీరలక్ష్మి, మల్లాడి రాజేశ్వరి, మాటం సత్యవేణి, నరుకుల శ్రీదేవి, ఇజ్జీన స్వాతి బాంగారు కుటుంబాలతో సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ముచ్చటించారు. వీరిని దత్తత తీసుకున్న మార్గదర్శకులు లలిత ఇండస్ట్రీస్ మట్టే శ్రీనివాసు, పట్టాభి ఆగ్రో ఫుడ్స్ బీవీ కృష్ణారావు, కొడవాటి గాంధీ, రెడ్ క్రాస్ సిహెచ్ విజయ ప్రకాష్, శ్రీ ఆదిలక్ష్మి ఇండస్ట్రీస్ ఎన్. రామకృష్ణ, అపర్ణ ఎంటర్ప్రైజెస్ పి.అజయ్ కుమార్, శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ వి.సూర్య ప్రకాశరావు, శ్రీ మట్టి ఆదినారాయణ ఆర్యవైశ్య సేవా సంఘం మట్టె శ్రీనివాసరావు, నెక్కంటి సీ ఫుడ్స్ ఎన్.వెంకట్రావు, దేవి సీ ఫుడ్స్ పీ. బ్రహ్మానందం, బ్లూ ఓషన్ ఎం.రవికాంత్‌లను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సత్కరించారు.–పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం: పెద్దాపురం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న వై.వీర వెంకట సత్యనారాయణ, ముత్య దుర్గలను సీఎం చంద్రబాబు నాయుడు సత్కరించి యాక్సిస్ బ్యాంకు ఇన్సూరెన్స్ పత్రాలను అందజేశారు.

## కోనేరును పరిశీలించిన అధికారులు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గండేపల్లి శివాలయం ఎదురుగా ఉన్న కోనేరును శనివారం స్థానిక ఎంపీడీవో చంద్రరావు, ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో రామకృష్ణ రాజు, ఈసీ రమేష్, స్థానిక నాయకులు కోనేరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ పథకం ద్వారా పల్లె పుష్కరణి అనే పథకంలో కోనేరులు హబ్ చేసుకునే విధంగా ప్రభుత్వం పథకాన్ని రూపొంది ంచిందని తెలిపారు. రానున్న కార్తీక మాసాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకొచ్చినట్లు తెలిపారు. అయితే స్థానిక నాయకులు, గ్రామస్తులు ఊరికే మేరకు శివాలయం ఎదురుగా ఉన్న కోనేరును అభివృద్ధి చేసేందుకు పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కోనేరు మెట్లు రిపేరుతో పాటు వాకింగ్ ట్రాక్ నిర్మాణం కూడా చేపట్టేందుకు ప్రణాళికలు తీసుకునే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గత సంవత్సరం ఉప్పలపాడు, తాళ్లూరు గ్రామాలలోని కోనేరు అభివృద్ధి పనులకు సంబంధించి నిధులను విడుదల చేయడం జరిగిందని ఈ సంవత్సరంలో గండేపల్లి కోనేరు అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. దీని వెంట స్థానిక టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీలో జాతీయ అంతరిక్ష దినోత్సవం - 2025 వేడుకలు




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం నందు ఇన్స్టిట్యూట్ అఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ (ఐఈటీఈ) స్టూడెంట్ ఫోరమ్ అద్వర్యం లో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీ మరియు పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించబడ్డాయి. "ఆర్యభట్ట నుండి గగనయాన్ వరకు ప్రాచీన జ్ఞానం నుండి అనంత అవకాశాల వరకు" అనే అంశం పై విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శించారు. మొత్తం 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు సర్టిఫికెట్, జ్ఞాపిక బహుకరించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరూ అదనంగా, సెంట్రల్ లైబ్రరీలో చీణా× క్లబ్ ద్వారా మరొక ప్రత్యేక సర్టిఫికేట్ పొందారు. ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ డైరెక్టర్ డా ఎం శ్రీనివాస రెడ్డి అంతరిక్ష దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాన్ని, విద్యార్థులను అభినందించారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఆదిరెడ్డి రమేష్ మాట్లడుతూ భారతీయ ప్రాచీన గణిత శాస్త్రవేత్త ఆర్యభట్ట నుండి ఆధునిక అంతరిక్ష మిషన్ గగనయాన్ వరకు ఉన్న ప్రయాణం, మన దేశం అంతరిక్ష రంగంలో సాధించిన అద్భుత విజయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. విభాగ అధిపతి డా గమిని శ్రీదేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ఆదిత్య యాజమాన్యానికి, చీణా× క్లబ్, అధ్యాపకులు మరియు విద్యార్థి వాలంటీర్లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థి వాలంటీర్లకు నిర్వాహక కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. డీన్ ఐక్యూఏసి డా జి రామకృష్ణ, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా దన్నిన కిషోర్, కార్యక్రమ కోఆర్డినేటర్లు డా పోతురాజు, ఎస్ జగదీశ్, అధ్యాపక సిబ్బంది బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మట్టి ప్రతిమలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

**– పిఠాపురం జనసేన నాయకులు డా.బి.ఎన్.రాజు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు మద్దతుగా... మట్టి ప్రతిమలనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని పిఠాపురం జనసేన నాయకులు డా. బి.యన్ రాజు అన్నారు. పిఠాపురం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో జనసేన నాయకులు సురేష్ తో కలిసి బి.యన్ రాజు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్

పర్యావరణ పరిరక్షణకు, ప్రత్యేకంగా పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పిఠాపురం ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసైనికులు అంతా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఆర్య వైశ్య సంఘం సౌజన్యంతో అధ్యక్షుడు రాపాక రమేష్ మరియు కార్యదర్శి బోడా సతీష్ మరియు సంఘ సభ్యులు సంయుక్తంగా చేపట్టిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పి.నాగేంద్రబాబు, రమేష్ మరియు ఆర్యవైశ్య సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలే సురక్షితం




కాకినాడ, మేజర్ న్యూస్ : ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారైన వినాయక ప్రతిమలకు పూసిన రంగులు నీటిని కలుషితం చేస్తాయి కాబట్టి పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలే సురక్షితమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ.కృష్ణమోహన్ పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సౌజన్యంతో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలో లభించే మట్టితోనే ఆయన ప్రతిమను తయారు చేసి పూజించాలని పండితులు కూడా పేర్కొన్నారని కృష్ణమోహన్ తెలిపారు. అడబాల రత్న ప్రసాద్, కే.శ్రీరామ రాజు, కృష్ణంరాజు, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ఆల్ ఇండియా లెవెల్ బూట్ క్యాంప్



గండేపల్లి, మేజర్ న్యూస్ : ఆదిత్య యూనివర్సిటీలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ 2025 ఆల్ ఇండియా లెవెల్ బూట్ క్యాంప్ 2 డేస్ ప్రోగ్రాం ను ఆన్లైన్లో కేఏ.మధుమూర్తి, అప్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ అండ్ పి.అనిల్ కుమార్, ప్రిన్సిపాల్, అప్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అద్వితీయంగా జరిగినట్లు యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ ప్రొ. ఎం.నివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా అనంతపూర్, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ,డాక్టర్. సి.చంద్ర మౌళి, బిట్స్ పిలానీ గోవా క్యాంపస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. ఇంద్రాక్షి రాయ్ చౌదరి, సుజోయ్ చక్రవర్తి, కో ఫౌండర్ & సీఈఓ క్విన్ ఫ్యాన్స్ పీప్ట్. ల్టీడ్. మరియు క్వాంటం రీసెర్చ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, రుషికేశ్ ఉబలే వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొ ఎం బీ శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొ(అకాడెమిక్) ప్రొఫ్.ఎస్ రమ శ్రీ ప్రో వైస్ ఛాన్సలర్. డా. ఏ రమేష్, డీన్ డాక్టర్. జీ సంజీవ్ రావు, డీన్ ఆర్ అండ్ సి, డాక్టర్ ఏ శరవణన్ , డాక్టర్ .ఆర్ వి యస్ లలిత, డాక్టర్ టి.సుధా రాణి, హెచ్ ఓ డి , సి స్ ఈ , డాక్టర్ జి. శ్రీ దేవి, హెచ్ ఓ డీ ఈ సి ఈ, డాక్టర్. కే వెంకటేష్, హెచ్. ఓ డీ ఏ & మాల్, డాక్టర్ ఎం వీ రాజేష్, హెచ్ ఓ డి , ఐ టి, కోఆర్డినేటర్ డీ చిరంజీవి మరియు హాక్ థాన్‌కు రిజిస్టర్ అయినా స్టూడెంట్స్ పాల్గొన్నారు. అదేవిధంగా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీలో నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ –2025 ఆల్ ఇండియా లెవెల్ బూట్ క్యాంప్ కార్యక్రమంలో డీన్ అడ్మినిస్ట్రేషన్ డా.వై.సుబ్బారావు, డీన్ అకాడెమిక్స్ డా. పి. రవికుమార్, డీన్ డాక్టర్.జీ సంజీవ్ రావు, అన్ని డిపార్ట్మెంట్ హెచ్ఓడీలు కోఆర్డినేటర్ వై శ్రీనివాసరావు డేటా సైన్స్ డిపార్ట్మెంట్ మరియు హాక్ థాన్‌కు రిజిస్టర్ అయిన స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



**చింతూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ జి.వెంక ్ట్రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రయాన్–3 ఆగస్టు 23, 2023న విజయవంతం అయ్యినందున ప్రతి సంవత్సరం ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపబడుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అని, అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష పరిశోధనకు ఎంతగానో కృషి చేసిన వ్యక్తియని, చంద్రయాన్ –3 చంద్రుని దక్షిణ ధ్రువంపై విజయవ ంతం మొట్టమొదటిగా భారతదేశం కాలు మోపిందని కొనియాడారు. మన భారతదేశం తరఫున అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ వ్యక్తి శుభాంశుక్ల జూన్ 26న వెళ్లి మరల తిరిగి జులై 15న తిరిగి వచ్చారని, ఈ సంవత్సరం థీమ్ 'ఆర్యభట్ట నుండి గగన్ యాన్ : ప్రాచీన జ్ఞానం నుండి అనంతమైన అవకాశాల వరకు' అని పేర్కొన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్.అప్పనమ్మ మాట్లాడుతూ 1969లో విక్రమ్ సారాభాయ్ ద్వారా ఇస్రోని స్థాపించారని, ఆయన ఇండియాకు తిరిగి వచ్చినప్పుడు ప్రభుత్వం ద్వారా నిధులను సమకూర్చి ఇస్రోని ఏర్పాటు చేశారని, ఇస్రో ద్వారా 2040 సంవత ్సరం నాటికి అంతరిక్షంలో మానవ సహిత రాకెట్స్‌ను పంపించేందుకు సన్నాహాలు చేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినందుకు వర్షం



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్‌లోని చింతూరు ఏరియా హాస్పిటల్‌ను 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినందుకు బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ని కలసి వినతి పత్రాలు అందజేయడం జరిగింది అన్నారు. మారుమూల గ్రామాలకు మెరుగైన వైద్యసదుపాయాలు అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా గుర్తించి మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కృషి అమూల్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ ఆసుపత్రి ఏర్పాటుతో చింతూరు సహా నాలుగు మండలాల ప్రజలకు మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల గిరిజనులకు, పొరుగు రాష్ట్రాల ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్యసదుపాయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి బిజెపి ముఖ్య నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అల్లూరి సీతారామరాజు జిల్లా మాజీ కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు డి.వి.ఎస్.రమణారెడ్డి, కట్టం ముత్తయ్య, కోట్ల వెంకన్న, జారె బొజ్జమ్మ, సోడే గంగమ్మ,ముటా మల్లేష్, శ్యామల లక్ష్మణరావు పాల్గొన్నారు.


## చెరువు గండ్లు పూడ్చి మరమత్తులు చేపడతాం

**– జేఈఈ హరి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని బడదనం పల్లిపం చాయతీలో అమ్మిరేకుల రిజర్వాయర్‌ను ఇరిగేషన్ జేఈఈ హరి శుక్రవారం ప రి శీ లి ం చా ర ు . రిజర్వాయర్ నీటి సంఘం చైర్మన్ దొడ్డం రెడ్డి శివ ప్రసాద్ రిజర్వాయర్ పరిస్థితిని జేఈఈ కి వివరించారు. గేట్లు పాడైపోవడం అలానే చాలా కాలం నుండిపూడక తీయక నీరు నిలువ ఉండటం లేదని వివరించడం జరిగింది. ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడంజరుగుతుందని జేఈఈ హరి అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్ దొడ్డం రెడ్డి శివ ప్రసాద్,మాజీ ఎంపీటీసి దొడ్డం రెడ్డి చిన్న తల్లి,,పేసా కమిటీ వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి సత్తిబాబు, టీడీపీ నాయుకులు పెద్దిరెడ్డి సత్తిబాబు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ నాయకులు ముసుగులో 'భూకబ్జా'!







**- బాధిత గిరిజన కుటుంబం న్యాయపోరాటం!!**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు చెందిన భూములు కొంతమంది ఆదివాసీ నాయకుల ముసుగులో భూకబ్జాలకు పాల్పడుతున్నారని అధికారులకు బాధిత గిరిజనులు ఫిర్యాదులు చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం బి.వెలమలకోట గ్రామ పంచాయతీకి చెందిన కొంతమంది గిరిజనులు రంపచోడవరంలో ఐటీడీఏ అధికారులకు ఈ మేరకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. నన్నయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లి భాస్కరరావు కర్రెద్దుల శకుంతల పేరుతో సుమారు 20 ఎకరాలు భూమి కబ్జాకు గురైనట్లు బాధిత గిరిజనులు పేర్కొన్నారు. భాస్కర్ తాను గిరిజనుడ్ని అని చెప్పుకుంటూ బి.వెలమలకోటలో సుండం తమన్నదొరకు చెందిన 10 ఎకరాలు, జగమెట్లపాలెం గ్రామానికి చెందిన కలుముల సుబ్బమ్మ కు చెందిన భూమి 10 ఎకరాలు మొత్తం 20 ఎకరాలు ఆక్రమించినట్టు బాధిత గిరిజనులు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ఆదివాసులు ముసుగులో, గిరిజన ముద్దు బిడ్డలం, గిరిజన ఉద్యమకారులం అని చెప్పుకుంటూ గిరిజనులను అడ్డుగోలుగా అడ్డం పెట్టుకొని, తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆదివాసులను నిండా ముంచేస్తూ లాభాన్ని పొందుతున్న భాస్కర్ వంటి వ్యక్తులపై విచారణ జరపాలని వారు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో బి.వెలమలకోట గ్రామంలో చదువు లేని అమాయకుడైన ఆదివాసీ గిరిజనుడు చుండం తమన్నదొర ఒకరు. ఇతనికి ఏడుగురు సంతానం కాగా ఆయనకు వంశపారంపర్యంగా వస్తున్న కొద్దిపాటి భూమిని సాగు చేసుకుంటూ, తన కుటుంబాన్ని పోషించుకుంటూ ఉండేవారని పేర్కొన్నారు. ఎటువంటి ఆర్థిక, రాజకీయ అండదండలు లేని బలహీన కుటుంబం అనే విషయాన్ని తెలుసుకున్న మల్లి భాస్కర్ గిరిజనుడు తమ్మన్న దొర భూమిపై కన్నేశారు. దానిని ఎలాగైనా కబ్జా చేసి ఆక్రమించుకొని స్వాధీన పరుచుకోవాలనే దురుద్దేశంతో వృద్ధుడైన చుండం తమన్న దొర దగ్గర నుండి 20 సంవత్సరాలు కౌలుకు భూమి అప్పజెప్పమని బ్రతిమలాడి, తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకొని, మోసానికి పాల్పడినట్టు బాధితులు తెలిపారు. ఈ భూమికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాలు జిరాక్సు తీసి తెస్తానని చెప్పి తీసుకువెళ్లిపోయి, కర్రెద్దుల శకుంతల పేరున తప్పుడు సంతకాలు, తప్పుడు వేలిముద్రలు ఫోర్జరీ చేసి, ఫ్రాడ్ డాక్యుమెంట్లు తయారు చేసుకుని మ్యుటేషన్ చేసారన్నారు. ఈ విషయంలో పీసా చట్టం అమలు జరగడం గానీ, లేదంటే 1/70 చట్టం పరిగణనలోకి తీసుకోవడం కానీ జరగలేదు. పూర్తి చట్ట విరుద్ధమైన ఈ మ్యుటేషన్ క్యాన్సిల్ చేయమని తమన్న దొర వారి కుటుంబ సభ్యులు సుదీర్ఘ కాలంగా దాదాపు 8 సంవత్సరాల నుండి న్యాయ పోరాటం చేస్తున్నారు. కాగా బాధిత గిరిజనులు చుండం తమన్న దొర కుటుంబ సభ్యులను మల్లి భాస్కర్ అతని గ్యాంగ్ అతి కిరాతకంగా కొట్టి హాస్పటల్ పాలు చేసారని, దీనిపై పోలీస్ కేసు నమోదు అయిందని తెలిపారు. అయితే గిరిజన నాయకుడ్ని అని చెప్పుకుంటూ, గిరిజన విద్యావేత్త ముసుగులో, ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఫౌండరు చైర్మన్, నన్నయ యూనివర్సిటీ ప్రొఫెసర్ అయిన మల్లి భాస్కరరావు, కర్రెద్దుల శకుంతలకు వ్యతిరేకంగా నేటికీ గిరిజన కుటుంబం న్యాయపోరాటం సాగిస్తున్నారు. ఈ విధంగా చదువుకున్న గిరిజనులే ఆదివాసీ జాతి మునుగడను కాలరాస్తుంటే, అమాయక అడవి బిడ్డలు ఎవర్ని ఆశ్రయించాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు. నిజాయితీగా న్యాయంగా గిరిజనుల కోసం పనిచేస్తున్న గిరిజన నాయకులు, గిరిజన సంఘాలపై ఎంతో ప్రభావాన్ని చూపుతోంది. ఈ విషయమై రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులు, గిరిజన సంఘాలు, గిరిజన నాయకులు, ప్రజా సంఘాలు స్పందించి, దీనిపై చర్యలు తీసుకుని, ఆదివాసీ జాతి బిడ్డలు చుండం తమ్మన్న దొర అతని కుటుంబ సభ్యులకు, కాలుముల సుబ్బమ్మ భూమికి సహాయాన్ని అందించి, న్యాయం జరిగేలా కృషి చేసి, వారి భూమి వారికి తిరిగి ఇప్పించాలని కోరుతున్నారు.

## శరభవరంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛంద్ర కార్యక్రమంపై అవగాహన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని శరభవరం పంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర పై అవగాహన కార్యక్రమం ఎంపీడీవో యాదగిరేశ్వర రావుఆధ్వర్యంలో జరిగింది. పంచాయతీకి చెందిన వనకారాయి గ్రామంలో పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్, అలానే గ్రామంలో తిరిగి స్వర్ణానంద స్వచ్ఛంద్ర కార్యక్రమం గురించి ప్రజలకు, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎంపీడీవో యాదగిరిశ్వరరావు, ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, గ్రామ సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కేపీఐ వివరాలు పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి -పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలకు అనుగుణంగా నిర్దేశించిన ప్రాధాన్య పనితీరు సూచికలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో అప్లోడ్ చేయాలనీ జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం స్థానిక బొమ్మూరు కలెక్టరేట్‌లో ఖ్రా× లక్ష్యాలు, వాటి సాధన, అప్లోడ్ తదితర అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలకు అనుగుణంగా శాఖల వారీగా నిర్దేశించిన ప్రాధాన్య పనితీరు సూచికల లక్ష్యాలు మరియు ప్రగతిని సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా, మండల స్థాయిలలో నెలవారీ, త్రైమాసిక, అర్ధ వార్షిక,వార్షిక పనితీరు సూచికల లక్ష్యాలను స్వర్ణాంధ్ర వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటివరకు లక్ష్యాలు, వాటి సాధనను నమోదు చేయని వారు తప్పనిసరిగా ఆగస్టు 25లోపు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఇకపై నెలవారీ ఖ్రా× నిర్దేశిత లక్ష్యాలు, వాటి సాధన వివరాలను ప్రతి నెల 5వ తేదీ లోపు పోర్టల్‌లో అప్డేట్ చేయాల్సి ఉంటుందన్నారు. డేటా నమోదులో తప్పులు ఉంటే వెంటనే సరిచేయాలని సూచించారు. జిల్లా స్థాయి లక్ష్యాలు, ప్రగతిని పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత సంబంధిత రాష్ట్రస్థాయి హెచ్‌ఓడీ ఆమోదం ఇచ్చిన తరువాత మార్పులు చేసే




అవకాశం ఉండదని, కాబట్టి అధికారులు డేటాను జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, శాఖల వారీగా నిర్దేశించిన నెలవారీ లక్ష్యాలను జిల్లా అధికారులు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయానికి సమర్పించాలని ఆమె ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుంచి ఈ లక్ష్యాలపై ఉన్నతాధికారులు నిరంతర సమీక్ష నిర్వహిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, డిఆర్ఓ టి. సీతారామ మూర్తి, సిపిఓ /జాయింట్ డైరెక్టర్ ఎల్. అప్పలకొండ, డ్వామా పీడీ ఎమ్. నాగ మహేశ్వర రావు, డిఎంహెచ్ఓ కె . వెంకటేశ్వర రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్. మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- విజ్జగిరి రవితేజ**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కో-క్లస్టర్ ఇంచార్జి విజ్జగిరి రవితేజ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్త పట్నం గ్రామ పంచాయతీ పరిధిలో గల పురుషోత్త పట్నం, కొల్లుగూడెం, శ్రీ రామ నగర్ కాలనీ గ్రామాలలో పురుషోత్త పట్నం గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్బంగా మండల కో-క్లస్టర్ ఇంచార్జి విజ్జగిరి రవితేజ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన ఆరోగ్యం మన చేతులోనే ఉందని, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్, బూత్ ఇంచార్జి పుట్టి వెంకట వాసు, దేవరాయలు తదితరులు పాల్గొన్నారు.

## అనోజ్ కుమార్ మృతిపై విచారణ జరిపించాలి

**- ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ఆదివాసీ ఉద్యోగి పండా అనోజ్ కుమార్ మృతిపై విచారణ జరిపించాలని ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు ప్రభుత్వ ఉన్నత అధికారులను కోరారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలంలో ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూసం శ్రీను మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం చూచిరేవుల గూడెం గ్రామపంచాయతీలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న పండా అనోజ్ కుమార్ (42) గత నాలుగు రోజుల నుంచి జ్వరంతోనే బాధపడుతన్న వాటిని పట్టించుకోకుండా అధికారులు గోదావరి వరద విధులు వెయ్యడం వలన తీవ్రమైన పని ఒత్తిడి వలన మాత్రమే పండా అనోజ్ కుమార్ మృతి చెందారని, దీనికి అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. విధులు కేటాయించిన పంచాయితీ ఆఫీస్‌లోనే మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు కిందిస్థాయి ఉద్యోగస్తులపైన తీవ్ర ఒత్తిడిని గురి చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని, విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల ఉద్యోగస్తులపైన కూడా ప్రభుత్వ అధికారులు ఒత్తిడి లేకుండా సమన్వయంతో అధిక పని గంటలు లేకుండా డ్యూటీలు వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు. చనిపోయిన పాండా అనోజ్ కుమార్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే వారి కుటుంబానికి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మాజీ మంత్రి కన్నబాబును పరామర్శించిన సలాది



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి కురసాల కన్నబాబును జనసేన నాయకులు హైకోర్టు న్యాయవాది సినీనటుడు, జిల్లా రాధారంగా మిత్రమండలి అధ్యక్షుడు, వలసపాకల మాజీ ఉప సర్పంచ్ సలాది శ్రీనివాస్ బాబు పరామర్శించి, కురసాల సత్య నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సలాది మాట్లాడుతాడు ఆనాడు అన్నయ్య చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీ విజయానికి ఎంతో కృషి చేశారని అందరం బాబాయ్ అని పిలిచేవారమని గుర్తు చేశారు.